శ్రీరామ | శ్రీ వేదమాత్రే నమః | జయ జయ శంకర

# శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)



## రజతోత్సవములు (2001 - 2025)



# 11 వ స్మార్త విద్వత్సభలు

## స్మార్త పరీక్షలు, విద్వత్సమావేశములు,

## సంపూర్ణ శ్రీమద్రామాయణ పారాయణ

### శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం,
### వనస్థలిపురం, హైదరాబాదు.

### 02-01-2026 నుండి 04-01-2026 వరకు

**03-01-2026**
శనివారం
సా 06:00 నుండి
లోక కల్యాణార్థం
శ్రీ పద్మావతీ వేంకటేశ్వర
స్వామి కల్యాణ
మహోత్సవము



**04-01-2026**
ఆదివారం
పగలు 10 గం॥ల
ఉత్తీర్ణులైన విద్యార్థులకు
జయపత్రికా ప్రదానము
పండిత
సన్మానములు

జ్ఞానానన్దఘనా యస్య
మూర్తి ర్వాచశ్చ భావనాః।

శ్రీ శ్రీ జనార్దనానన్ద
సరస్వతి యతిం నుమః॥

వేద, శాస్త్ర, స్మార్త విద్వాంసులు - విద్యార్థులు - అభిమానులందరకును

శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం

**శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)**

ఇ.నెం. 1-6-1/2/6, చైతన్యపురి, హైదరాబాద్ - 500060.

☎: 9490513438, 9849011009,
9704706667, 9492925133
email: sjssstrust@gmail.com,
www.sjssstrust.org

వారల సాదర సమాహ్వానము

శ్రీ వేదమాత్రే నమః

కాణ్వద్వయోపపాద్యాయ కర్మ బ్రహ్మ స్వరూపిణే। స్వర్గాపవర్గరూపాయ యజ్ఞేశాయ నమో నమః ॥

కుక్షౌ తిష్ఠతి యస్యాన్నం వేదాభ్యాసేన జీర్యతే। కులం తారయతే తేషాం దశపూర్వం దశాపరమ్ ॥

శ్రీ గురు మదనానంద పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వాముల వారి ఆదేశానుసారము గత 2015 సంవత్సరము నుండి శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆపస్తంబీయ స్మార్త పరీక్షలను సమర్థులైన పరీక్షాధికారులచే నిర్వహించుచున్న విషయము అందరకు విదితమే.

ఇక, ఈ సంవత్సరము జరుపబోవు 11వ వార్షిక స్మార్త విద్వత్సమావేశములు - పరీక్షలు శ్రీశ్రీశ్రీ శంకర భగవత్పాదాచార్య పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞపీఠ శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు, జగద్గురువులు ప.ప. శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ శ్రీచరణులు మరియు ఉత్తరాధికారులు ప.ప. శ్రీశ్రీశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ దివ్యాశీరనుగ్రహములతో స్వస్తి శ్రీ విశ్వావసు నామ సం॥ పుష్య శుద్ధ చతుర్దశి, పూర్ణిమ, కృష్ణ పాద్యములలో (2026 జనవరి 2,3,4 తేదీలలో) హైదరాబాదులోని వనస్థలిపురము నందలి సచివాలయ నగర్ రోడ్డులో గల శ్రీ కాంచీ కామకోటి పీఠ పరిపాలిత శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము నందు నిర్వహించబడును.

ఈ 11వ వార్షిక స్మార్త విద్వత్సభలకు సుమారు 160 మంది స్మార్త విద్యార్థులు, 40 మంది వేద, స్మార్త విద్వాంసులు రాగలరు. విద్యార్థులకు ప్రవేశ, పంచదశ కర్మాన్త, స్మార్త క్రియా కోవిద (షోడశాంతం), స్మార్త విద్యా విశారద (ప్రతిష్ఠాంతం) అను 4 విభాగములలో పరీక్షలు నిర్వహించబడును.

ఈ సందర్భముగా లోకకల్యాణార్థం ఈ 3 రోజుల పాటు శ్రీ కందుకూరి వేంకట సుబ్రహ్మణ్యం గారి సహకారంతో శ్రీరామ సేవా సమితి బృందం వారిచే సంపూర్ణ శ్రీమద్రామాయణ పారాయణ, అలాగే 03-01-2025 శనివారం సాయంకాలం శ్రీ పద్మావతీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవము నిర్వహించబడును.

కాగా, ఈ సంవత్సరము ట్రస్టు రజతోత్సవములను పురస్కరించుకొని, వైదిక స్మార్త విద్యా తపోరూపమైన ఈ వేదధర్మాన్ని కాపాడుతూ, ఈ ట్రస్టు నిర్వహించు స్మార్తపరీక్షలలో స్మార్త క్రియకోవిద, విద్యావిశారద జయపత్రికలను పొందిన వారికిని, స్మార్త పరీక్షాధికారుల కును వదాన్యుల సహకారముతో రజతపాత్రలను బహూకరించవలెనని సంకల్పము.

అలాగే వైదిక మార్గమున జీవితమును సార్థక మొనరించుకొనుచు - ఆ వైదిక విజ్ఞాన జ్యోతిని తరువాతి తరములకు కూడా అందజేయుచు - వైదిక స్మార్త విద్యా తపో రంగమున గణనీయమగు కృషి సలుపుచున్న మహనీయులు, క్రమాంత స్వాధ్యాయులు, ఓరుగల్లు వాస్తవ్యులు, "స్మార్తాగమ చక్రవర్తి" "మహావిద్యా శిరోమణి" ఇత్యాది బిరుదాంకితులును అగు బ్రహ్మశ్రీ యల్లంభట్ల సీతారామ శర్మ గారిని శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి స్మారక పురస్కారము తో యథాశక్తి గౌరవించుటకు కూడా భగవత్సంకల్పము అయినది.

ఈ 3 రోజులు ప్రముఖ విద్వాంసులచే సందర్భోచితముగా ప్రసంగములు, స్మార్త ధర్మ శాస్త్ర విషయాదులపై అవగాహనా కార్యక్రమములు నిర్వహించబడును.

ఈ కార్యక్రమములలో ప్రముఖ పీఠాధిపతులు, వేదశాస్త్ర పండితులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు, ప్రభుత్వ అధికారులు మున్నగు పెద్దలు పాల్గొనెదరు.

కాగా, తెలంగాణా, రాయలసీమ ప్రాంతములలో 4 వేదములలోను, అలాగే ధర్మశాస్త్ర యుక్తముగా సశాస్త్రీయ స్మార్త పరీక్షలను కూడా సుప్రసిద్ధ పరీక్షాధికారులచే పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి జయపత్రికలను (సర్టిఫికెట్లు) ఒసంగి, విద్యార్థులను ప్రోత్సహించుచున్న ఏకైక సంస్థ మా ఈ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు మాత్రమే అని కూడా అందరకు విదితమే.

వేద కల్పవృక్షమునకు వేదాంగములే (వ్యాకరణ, మీమాంసాది శాస్త్రములు) శాఖలు, శ్రౌత, స్మార్తాది విద్యలు ఉపశాఖలు (కొమ్మలు- రెమ్మలు). కనుక, వేద పరీక్షలతో పాటు వేదాంగములందు, వేద భాష్యములందు, ఆగమ విద్యలందు కూడా సహజముగానే పరీక్షలను నిర్వహించవలసి ఉన్నను, కార్యనిర్వహణ భారము, ఆర్థిక వసతుల దృష్ట్యా ఆ పని సమీప భవిష్యత్తులో చేపట్టుటకు తగు ప్రయత్నములు జరుగుచున్నవి.

అలాగే, మా ఈ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ గత 25 సంవత్సరాలుగా తెలంగాణా ప్రాంతములోను, గత 16 సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతములోను నాలుగు వేదములు, వాటి శాఖలలోను పరీక్షలు నిర్వహించుచున్న విషయము అందరకు విదితమే. వార్షికముగా ఈ పరీక్షలు నిర్వహించుట వలన, విద్యార్థులు క్రమం తప్పకుండా పరీక్షలలో పాల్గొనుచూ, వారి విద్యాభివృద్ధిని చేసుకుంటూ, క్రమపాఠులుగా, ఘనపాఠులుగా ఉత్తీర్ణులై వేద పారాయణదారులుగా స్థిరపడుట కూడా మనందరికీ సంతోషదాయకము. కాగా, ఈ సంవత్సరము అక్టోబరు 9 వ తేది నుండి 12వ తేదీ వరకు స్కందగిరి దేవాలయములో ట్రస్టు రజతోత్సవములు ఘనంగా నిర్వర్తించిన విషయము కూడా మీ అందరకు తెలిసిన విషయమే.

కాగా, గత 10 సంవత్సరములుగా క్రమము తప్పకుండా ఈ స్మార్త సభలు నిర్వహించుట వలన, స్మార్త పరీక్షల ఆవశ్యకతను విద్యార్థులు గుర్తించి ఆ యా విభాగము లలో ఉత్తమముగా పరీక్షలనిచ్చి, త్వరలో స్మార్త విద్యా విశారద జయపత్రిక లను పొందవలెననెడి పట్టుదల, ఉత్సాహము విద్యార్థులలో పెరిగినదని నిస్సందేహముగా చెప్పవచ్చును. అలాగే ఈ స్మార్త సభలు నిర్వహించుట వలన, ఈ ప్రాంతములలో స్మార్త విద్య యందు ఆసక్తి, పట్టుదల పెరుగుట, క్రొత్త స్మార్తపాఠశాలలు నెలకొల్పుట, తద్వారా సమాజములో ఉత్తమమైన స్మార్త విద్వాంసులు తయారుకావాలి అనెడి ఆకాంక్ష కూడా ఆస్తికులలో ప్రబలినదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

కాగా, గత సంవత్సరము వరకు 287 మంది ప్రవేశ పరీక్షలలోను, 216 మంది పంచదశ కర్మాన్త పరీక్షలలోను, 26 మంది స్మార్త క్రియా కోవిద పరీక్షలలోను, ఇద్దరు స్మార్త విద్యా విశారద పరీక్షలలోను ఉత్తీర్ణులై జయపత్రికలు పొందారు.

ఇటువంటి ఈ వార్షిక సభలు, పరీక్షలు అవిచ్ఛిన్నముగా ప్రతిజిల్లాలోను నిర్వహించి, ఆ జిల్లా ప్రజలలో సనాతన వైదికసంస్కృతిని పునరుజ్జీవింప చేయుటయే కాకుండా, ఆ

ప్రాంత విద్యార్థులను ఉత్తమ స్మార్త విద్వాంసులుగా కూడా తయారుచేయుట ద్వారా అచిరకాలములోనే తెలుగు రాష్ట్రాలు రెండును కూడా "సనాతన వైదిక సంప్రదాయ నిలయములు" అనెడి పూర్వవైభవమును తిరిగి పొందగలవని ఆశిస్తున్నాము.

కాగా, ఈరకంగా ఉత్తమ స్మార్త విద్వాంసులుగా జయపత్రికలు సాధించిన వారి వివరములు మా ట్రస్టు వెబ్‌సైట్ (www.sjssstrust.org)లో పొందుపరచబడినవి. అందువల్ల శాస్త్రీయ విధానములో వైదిక కార్యక్రమములను చేయగోరు గృహస్థులు వారిని సంప్రదించి, ఉత్తమ సంస్కారములను గైకొనగలరు.

అందువల్ల వేద, శాస్త్ర, స్మార్త విద్వాంసులు, వైదిక ధర్మాభిమానులందరు వేద విద్వన్మహా సభలు - వేదపరీక్షలు వలెనే వాటికి అనుబంధములగు ఈ స్మార్త విద్వత్సభలు - పరీక్షల కార్యక్రమములో కూడా పాల్గొని సంపూర్ణముగా విజయవంతములు అగునటుల మా ఈ ప్రయత్నమును ప్రోత్సహించి తగు సహాయ సహకారముల నందించగలరని ప్రార్థన.

అలాగే, "శ్రియా దేయం" "దానే సర్వం ప్రతిష్ఠితం, తస్మాద్దానం పరమం వదన్తి" అని వేదమే ఉద్ఘోషించినట్లు, వేదాభిమాన వదాన్యులందరూ ధన - వస్తు రూపములలో ఇతోధికంగా సహకరించి, ఈ తపస్సును పోషించి, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వేదవేద్యుడగు ఆ పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహములను కూడా పొందవలసినదిగా ప్రార్థిస్తున్నాము.


తూములూరు శ్రీ శాయినాథ శర్మ

చైర్మన్, శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)


-: మరిన్ని వివరములకు :-

| | | |
|---|---|---|
| 9492925133 | 9246585665 | 9849658030 |
| 9704706667 | 9908884411 | 8008391458 |

-: విరాళములకు :-

విరాళములను పంపు దాతలు 1వ పేజీలో గల అడ్రస్సునకు చెక్కు/ డ్రాఫ్ట్ ద్వారా గాని S.J.S.S.S. TRUST పేరున పంపి, వాటి వివరములను sjssstrust@gmail.com కు తెలియ జేసి, రశీదును పొంద గలరు. నగదు రూపములో విరాళములను ఇచ్చువారు రశీదును తప్పక తీసుకొన వలసినదిగా ప్రార్థన.

బ్యాంకు వివరములు

S. J. S. S. S. TRUST,
SB A/c No. 52340100002126
Bank Of Baroda, Uppal Branch,
IFSC Code : BARB0UPPALX
(Pls read it as BARB ZERO UPPALX)

-: ముఖ్య గమనిక :-

ఈ సంస్థ ఆదాయపు పన్నుశాఖలో సెక్షన్ 80జి క్రింద నమోదు అయి పన్ను మినహాయింపును కలిగి ఉన్నది.

# కార్యక్రమములు

## పుష్య శుద్ధ చతుర్దశి శుక్రవారం 02-01-2026

ప 08:00 ల 08:30 : గోపూజ, గణపతి పూజ, గురువందనం
ప 08:30 ల 09:00 : జ్యోతిఃప్రజ్వలనము, వేదస్వస్తి, పరీక్షల ప్రారంభము
అనుగ్రహభాషణము : శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారు,
శ్రీ గురు మదనానంద సరస్వతీ పీఠాధిపతులు
స్వాగత పరిచయం : బ్రహ్మశ్రీ తూములూరి శ్రీ శాయినాథ శర్మ గారు,
చైర్మన్, S.J.S.S.S.TRUST
విశిష్ట అతిథులు : శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు, శాసనసభ్యులు
: శ్రీ కే.లక్ష్మయ్య గారు, చైర్మన్, శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం
: శ్రీ రాగుల వెంకటేశ్వర రెడ్డి గారు, కార్పొరేటర్, వనస్థలిపురం
సమన్వయ కర్త : డా॥శ్రీ చింతలపాటి శూలపాణి గారు, Orthopedic Surgeon, Rajyalaxmi Hospitals
ప 09:00 ల 12:00 : స్మార్త పరీక్షల ప్రారంభము
ప 09:00 ల 01:00 : సంపూర్ణ శ్రీమద్రామాయణ పారాయణ, శ్రీ కందుకూరి వేంకట
సుబ్రహ్మణ్యం గారి సహకారంతో శ్రీరామ సేవా సమితి బృందం వారిచే
ప 02:00 ల 05:30 : స్మార్త పరీక్షలు
మ.03:00 ల 04:00 : విద్యార్థులకు - భారతీయ విద్యా వినోద ప్రశ్నోత్తరీ (క్విజ్ ప్రోగ్రాం)
నిర్వహణ : శ్రీ బుఱ్ఱా సీతారామ సోమయాజులు గారు
రా 06:00 ల 08:00 : స్మార్త పరీక్షలు
రా 08:00 : గురువందనము - ప్రసాద వితరణ

## పుష్య శుద్ధ పూర్ణిమ శనివారం 03-01-2026

ప 07:30 ల 08:00 : గోపూజ, గురువందనం
ప 08:00 ల 12:00 : స్మార్తపరీక్షలు
ప 09:00 ల 01:00 : సంపూర్ణ శ్రీమద్రామాయణ పారాయణ, శ్రీ కందుకూరి వేంకట
సుబ్రహ్మణ్యం గారి సహకారంతో శ్రీరామ సేవా సమితి బృందం వారిచే
ముఖ్య అతిథి : మాననీయ శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి గారు, *Governer of Tripura*
గౌరవ అతిథి : శ్రీ ఈటల రాజేందర్ గారు, పార్లమెంటు సభ్యులు
ఆత్మీయ అతిథి : శ్రీ మొద్దు లచ్చి రెడ్డి గారు, కార్పొరేటర్, బి.ఎన్.రెడ్డి నగర్
ప 02:00 ల 05:30 : స్మార్తపరీక్షలు
మ.03:00 ల 04:00 : విద్యార్థులకు - భారతీయ విద్యా వినోద ప్రశ్నోత్తరీ (క్విజ్ ప్రోగ్రాం)
నిర్వహణ : శ్రీ బుఱ్ఱా సీతారామ సోమయాజులు గారు
సా 06:00 ల 06:30 : "శాస్త్రనిధి" బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారి ప్రవచనం
రా 06:30 ల 08:30 : శ్రీ పద్మావతీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవము
కల్యాణ వ్యాఖ్యాతలు : "వ్యాకరణ విద్వాంసులు" శ్రీ కందుకూరి సత్య సూర్యనారాయణ శాస్త్రి గారు
"అష్టావధాని" శ్రీ గౌరీభట్ల రఘురామ శర్మ గారు
రా 08:30 : గురువందనము - ప్రసాద వితరణ

## పుష్య బహుళ పాడ్యమి ఆదివారం 04-01-2026

ప 07:30 ల 08:00 : గోపూజ, గురువందనం

ప 08:00 ల 09:00 : సంపూర్ణ శ్రీమద్రామాయణ పారాయణ,
శ్రీరామ సేవా సమితి, భాగ్యనగర బృందము వారిచే

ప 08:30 ల 10:00 : వేదస్వస్తి, స్మార్త విద్వాంసుల ప్రతిభా సదస్సు

ప 10:00ల 12:30: **సార్వజనిక సభ - సత్కార కార్యక్రమము**
**(విద్యార్థులకు జయపత్రికా ప్రదానములు, పండిత సత్కారములు)**

అనుగ్రహభాషణములు: శ్రీశ్రీశ్రీ పరవకొట్టై శ్రీమచ్చిన్న ఆండవన్ స్వామి వారు
**శ్రీరంగం పౌండరీకపురం స్వామి ఆశ్రమం**
శ్రీశ్రీశ్రీ ప్రభుదత్త మహారాజ్ గారు, శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమం

సభాధ్యక్షులు : బ్రహ్మశ్రీ తూములూరి శ్రీ శాయినాథ శర్మ గారు,
చైర్మన్, S.J.S.S.S.TRUST

సభా నిర్వహణ : ప్రొఫెసర్ శ్రీ కందుకూరి వేంకట సుబ్రహ్మణ్యం గారు, వేద సేవకులు

ముఖ్య అతిథి : డా॥ శ్రీ కే.వి.రమణాచారి గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.

విశిష్ట అతిథులు : "అద్వైతసిద్ధి రత్నాకర" బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారు
శ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి గారు
వ్యవస్థాపకులు, శ్రీ విద్యా సరస్వతీ దేవస్థానం, వర్గల్

గౌరవ అతిథులు : శ్రీ అరవింద్ సుబ్రహ్మణ్యన్ గారు, ప్రాంతీయ ధర్మాధికారి, కామకోటి పీఠం
"పురోహిత సార్వభౌమ" ప్రొఫెసర్ శ్రీ మార్తి వేంకట రామ శర్మ గారు
శ్రీ శిష్ట్లా జయశంకర్ గారు, ప్రసిద్ధ న్యూమరాలజిస్ట్

ఆత్మీయ అతిథులు : శ్రీ మధు యాష్కీ గౌడ్ గారు, మాజీ పార్లమెంట్ సభ్యులు
: శ్రీ కే.లక్ష్మయ్య గారు, చైర్మన్, శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం
: శ్రీ లింగం రమేష్ గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త, హైదరాబాద్.

**శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి స్మారక పురస్కారము**

**"స్మార్తాగమ చక్రవర్తి" "మహావిద్యా శిరోమణి" బ్రహ్మశ్రీ యల్లంభట్ల సీతారామ శర్మ గారికి**

కార్యదర్శి నివేదిక : శ్రీ పసుమర్తి బ్రహ్మానంద శర్మ గారు, కార్యదర్శి, S.J.S.S.S.TRUST

ప 11:00 ల 12:30 : విద్యార్థులకు జయపత్రికా ప్రదానములు, పండిత సత్కారములు

ప 12:00 ల : వందన సమర్పణ - ప్రసాద వితరణ

---

**ఈ 3 రోజుల స్మార్త పరీక్షా మహా యజ్ఞ కార్యక్రమమునకు సంపూర్ణ సహాయ సహకారములను అందించుచూ వేదపురుషుని సేవలో తరించుచున్న మా శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, వేదాభిమానులు, వదాన్యులు మొదలగు అందరికిని మా ట్రస్టు వారి హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.**

## పరీక్షల ప్రణాళిక

**1.** ప్రస్తుతము ఈ పరీక్షలు **శ్రీకృష్ణ యజుర్వేదీయ ఆపస్తంబ శాఖ** వరకే పరిమితము.

**2.** ఈ పరీక్షలు విద్యార్థుల సౌకర్యార్థము 4 కక్ష్యలలో నిర్వహింపబడును. అవి -

| | |
|---|---|
| **1. ప్రవేశ పరీక్ష** | **2. పంచదశ కర్మాన్తము** |
| **3. స్మార్త క్రియా కోవిద** | **4. స్మార్త విద్యా విశారద** |

**3. ప్రవేశ పరీక్ష** :- అర్హత - క్రింద పేర్కొన్న నియమాల మేరకు.

**4. పంచదశ కర్మాన్తం** :- **ప్రవేశ పరీక్ష** పూర్తి అయిన వారే దీనికి అర్హులు.

**5. స్మార్త క్రియా కోవిద** :- **పంచదశ కర్మాన్తం** పరీక్ష పూర్తి అయిన వారే దీనికి అర్హులు.

**6. స్మార్త విద్యా విశారద**:- **స్మార్త క్రియా కోవిద** పరీక్ష పూర్తి అయిన వారే దీనికి అర్హులు.

**గమనిక :- (1)** పైన పేర్కొన పరీక్షాంశములు సూచనా మాత్రమునకై సూక్ష్మముగా పేర్కొన బడినవి. **(2)** ఉత్తీర్ణులైన విద్యార్థులకు జయపత్రికతో పాటు యథోచిత సత్కారము ఉండును. **(3) విద్యార్థులు తమ స్వంత ఖర్చుల మీదనే పరీక్షలకు హాజరు కావలెను.**

**పరీక్షా నియమములు : (1)** సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబములకు చెందిన వారై, ఉపనయనాది సంస్కారములను సాంప్రదాయకముగా పొంది ఉండవలెను. వేషభాషలందు, నిత్య జీవితమున సంప్రదాయబద్ధులై ఉండవలెను. **(2)** 25 సంవత్సరముల లోపు వారై ఉండాలి. **(3)** స్మార్తవిద్యని సంస్థ గుర్తించిన సాంప్రదాయిక విద్వాంసుల వద్దనే నేర్చుకుని ఉండవలెను. **(4)** మంత్రభాగమున స్వరము, ఉచ్చారణ నిర్దుష్టముగా ఉండవలెను. **(5)** పరీక్షాంశములు, నియమములు, విద్యార్థుల అర్హత మున్నగు విషయములన్నిటా నిర్వాహకులదే తుది నిర్ణయము.

## (1) ప్రవేశ పరీక్షాంశముల వివరములు

స్నాన ప్రకరణము, భస్మ ధారణ, సంధ్యావందనము, యజ్ఞోపవీత ధారణము, అగ్నికార్యము, బ్రహ్మయజ్ఞము, దీపారాధన, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, కర్మణః పుణ్యాహ వాచనము, నమకము, చమకము, పురుష సూక్తము, శ్రీసూక్తము, భూసూక్తము, మన్యు సూక్తము, నీళాసూక్తము, మహాన్యాసము, దశ శాంతులు, సామ్రాజ్య పట్టాభిషేక మంత్రములు, పురుషసూక్త విధానేన దేవతార్చనం, పూజలు, శ్రీసూక్త విధాన పూజలు, నీరాజన మంత్ర పుష్పములు, చతుష్పాత్రము, షట్పాత్రము, జయాదులు, రాష్ట్రభృత్తులు, ప్రాయశ్చిత్త హోమము (ముఖాహుతి / శమ్య, పరిధి వివరములు), పూర్ణాహుతి, నవగ్రహారాధన, నవగ్రహ మఖము, నక్షత్రేష్టి (స్వాహాకార సహితము), సామాన్య శాంతి ప్రయోగము.

**అనుబంధము :-** శబ్దములు, ధాతువులు, అవ్యయములు, సమాస పరిచయము, సంస్కృత వాక్య నిర్మాణము (ప్రధానముగా శబ్దమంజరి ఆధారముగా)

## (2) పంచదశ కర్మాన్త పరీక్షాంశముల వివరములు

అంకురారోపణ, రక్షాబంధన, నాన్దీ ప్రకరణము, అనుపనీత ప్రాయశ్చిత్తము, జాతకర్మ, నామకరణం, అన్నప్రాశన, చౌలము, ఉపనయనము, పాలాశకర్మ, ఉపాకర్మ, వేద వ్రతములు (ప్రాజాపత్య, ఆగ్నేయ, సౌమ్య, వైశ్వదేవవ్రతములు) ఉత్సర్జనము, గోదాన వ్రతము, స్నాతకము, వివాహము, ప్రధాన హోమము, యదృతాది హోమము, ప్రవేశ హోమము, ఆగ్నేయ స్థాలీపాక ఔపాసన హోమములు, గంధర్వస్థాపనము, సదస్యము (మహదాశీర్వాదము), శేషహోమము, నాకబలి, దీక్షామధ్యే అగ్నినష్ట ప్రాయశ్చిత్తము, విచ్ఛిన్నాగ్ని పునస్సంధానము, ఔపాసన లోప ప్రాయశ్చిత్తము, తంతుమతీ హోమములు, గర్భాధానము, పుంసువనము, సీమన్తము, ఆశీర్వచన మంత్రములు, శంకుస్థాపన, గృహప్రవేశ, వాస్తు హోమములు, సత్యనారాయణాది వ్రతములు (కథా విధానముతో సహా), జనన శాన్తులు (ముఖావలోకనము, గోముఖ ప్రసవము, నక్షత్రశాన్తులు), రజస్వలాశాంతి, గ్రహణ శాన్తులు.

## (3) స్మార్త క్రియా కోవిద పరీక్షాంశముల వివరములు

మంత్రపన్నములు, రుద్ర ఆయుష్య ఆవహన్తీ హోమములు, వసోర్ధార, ఉదకశాంతి.

**శ్రాద్ధ ప్రకరణము :-** అన్నసూక్త, త్రిసుపర్ణములు, అధిశ్రవణము (నాచికేతాన్తము), ఆబ్దికము, దర్శ, తీర్థ, పుష్కర, మహాలయ శ్రాద్ధములు, హిరణ్యశ్రాద్ధము.

**అపర ప్రకరణము :-** సర్వప్రాయశ్చిత్తము, దహనము, నిత్య నగ్న ఆహ్నిక ప్రయోగములు, అస్థి సంచయనము, అస్థి నిక్షేపణము, దశాహము, వృషోత్సర్జనము, ఏకోద్దిష్ట శ్రాద్ధము, షోడశ శ్రాద్ధము, సపిండీకరణము.

**అనుబంధము :-** సంస్కృత భాషణము, కావ్య పరిచయము (రఘువంశ / కుమారసంభవాది కావ్యములలో (విద్యార్థి సిద్ధమైన) ఏవైనా 2 సర్గలు - సవ్యాఖ్య. వాటి పదవిభాగ / ప్రతిపదార్థ / తాత్పర్య / ఆకాంక్ష / శబ్ద-సమాస-సంధి-ధాతు వివరణతో. వ్యాఖ్యానమును చూచి వివరించవచ్చును).

## (4) స్మార్త విద్యా విశారద పరీక్షాంశముల వివరములు

పంచ కాఠకములు, పంచోపనిషత్తులు, ఆపస్తంబ గృహ్య సూత్రములు (వ్యాఖ్యానముతో సహా), ఉగ్రరథ శాన్తి, భీమరథ శాన్తి, సహస్రచంద్రదర్శన శాన్తి, మహాలింగార్చన, సహస్ర లింగార్చన, విశేష శాన్తులు.

**అనుబంధము :- ధర్మ శాస్త్ర నిరూపణము (సప్రమాణము)**

**1. వర్ణాశ్రమ ధర్మములు :-** గృహ / కులాచారములు.

**2. ప్రాతఃకాలకృత్యములు :-** స్నాన, ఆచమన, వస్త్రధారణ, పుండ్రధారణ, పూజ, హోమద్రవ్య, దీపారాధన, జప, హోమ, తర్పణ, భోజన తీర్థ, ప్రసాద వినియోగ పద్ధతులు, పంచాయతన విన్యాస విధానము, స్త్రీ, శూద్ర, అనుపనీత, కన్యా, రజస్వలాది ఆశౌచ విషయములు.